తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
ప్రజాజ్యోతి తెలంగాణ | శుక్రవారం 29-03-2024 | పేజీల్-12

### ఆస్తుల కాపాడుకోవడమే

# వివేక్ లక్ష్యం

## మండిపడ్డ బిఆర్ఎస్ నేత ప్రవీణ్ కుమార్

గోదావరిఖని,మార్చి28: కాంగ్రెస్ నేత వివేక్ వెంకటస్వామి కుటుంబానికి పేద ప్రజల బాధలు తెలియవని నాగర్‌కర్నూలు బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ అన్నారు. ఆస్తులు కాపాడుకోవడం వివేక్ వెంకటస్వామి కుటుంబం ఆరాటపడుతుందని విమర్శించారు. గోదావరిఖనిలో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బాల్క సుమన్, కొప్పుల ఈశ్వర్‌తో కలిసి గురువారం ఆయన మీడియాతో మాట్లాడారు. కేంద్రంలో బీజేపీ వస్తే ప్రాథమిక హక్కులు కోల్పోతామని

మిగతా 2లో..



## బండి సంజయ్‌పై కేసు నమోదు

హైదరాబాద్,మార్చి28: మేడిపల్లి పోలీస్ స్టేషన్‌లో బండి సంజయ్ పై కేసు నమోదైంది. చెంగిచర్లలో పిట్టల బస్తి బాధితులను పరామర్శించడానికి బండి సంజయ్, అతని అనుచరులు రాగా, పోలీసులకు, బీజేపీ నాయకులకు మధ్య వాగ్వాదం, తోపులాట చోటు చేసుకుంది. తోపులాటలో కింద పడిన నాచారం సీఐ నందిశ్వర్ రెడ్డికి గాయాలయ్యాయి. సీఐ ఫిర్యాదుతో బండి సంజరుతో పాటు మరో పది మందిపై 332, 353, 143, 149 ఐపీసీ 3, 4పీడీపీపీఏ సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. ఈ వ్యవహారంపై బండి సంజయ్ మండిపడ్డారు. ఇదేమనా పాక్‌లో ఉందా అని అన్నారు. కేసులకు బెదరింపులకు లొంగబోమని అన్నారు. ప్రజల పక్షాన పోరాడుతామని అన్నారు.

### తెలంగాణలో రసవత్తర

# రాజకీయం

కాంగ్రెస్ గూటికి చేరనున్న
మేయర్ విజయలక్ష్మి
30న ముహూర్తం ఖరారు
అయినట్లు ప్రచారం
విషయం తెలుసుకుని కెకెను
పిలిచి మాట్లాడిన కెసిఆర్
గట్టిగానే కేశవరావును
మందలించినట్లు సమచారం



హైదరాబాద్,మార్చి28:
తెలంగాణలె రసవత్తర రాజకీయాలు నడుస్తున్నాయి. నగర మేయర్ విజయలక్ష్మి 30న కాంగ్రెస్‌లో చేరనున్నారు. ఈ క్రమంలో ఆమె తండ్రి, ఎంపి కె కేశవరావు బిఆర్ఎస్ అధినేత కెసిఆర్‌ను కలవడం ప్రాధాన్యం సంతరించుకుంది. అయితే పార్టీ మారే ఉద్దేశం ఉన్నట్లు కెసిఆర్‌కు చెప్పడంతో ఆయన తీవ్ర అసహనం వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది. ఇటీవల కేకే వ్యవహరిస్తున్న తీరుపై కేసీఆర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. 'నీ ఫ్యామిలీకి పార్టీ ఏం తక్కువ చేసింది. సాకులు చెప్పవద్దు. తగిన ప్రాధాన్యత ఇచ్చినా ఎందుకు

మిగతా 2లో..

### ఫోన్ ట్యాపింగ్‌పై

# సిబిఐ విచారణ

## ప్రభుత్వం వెంటనే ప్రకటించాలి

## అధికారం పోయినా బుద్ధిరాని బిఆర్ఎస్ నేతలు

## బిజెపి ఎంపి లక్ష్మణ్ డిమాండ్



హైదరాబాద్,మార్చి28:
అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు భారాసను ఓడించి శిక్ష విధించినా ఆ పార్టీ నేతలు అహంకారాన్ని వీడటం లేదని భాజపా ఎంపీ లక్ష్మణ్ విమర్శించారు. హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. నియంతృత్వాన్ని పాటించే వాళ్లు నీడను కూడా నమ్మరన్నారు. కేసీఆర్ కూడా ఎవరినీ నమ్మలేదని.. అందుకే రాజకీయ, మీడియా ప్రముఖులపై ఫోన్ ట్యాపింగ్ చేయించారని ఆరోపించారు. కేంద్ర హోం శాఖ అనుమతి లేకుండా ఫోన్ ట్యాపింగ్ చేశారు. రాష్ట్రంలో ప్రభుత్వం మారడంతో హార్డ్ డిస్కులు,

మిగతా 2లో..

### మార్చి మాసాంతంలో

# సూరీడి ప్రతాపం

**వడగాలులు వచ్చేఛాన్స్**

**9రాష్ట్రాల్లో 40 డిగ్రీలు దాటే అవకాశం**

హైదరాబాద్,మార్చి 28:
దేశంలో మార్చి ఆఖరి వారంలో అధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యే పరిస్థితులున్నాయి. వడగాలులకూ అవకాశాలున్నాయి. గతంలో మహారాష్ట్ర, బిహార్, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల్లోనే మార్చి నెలలో 40 డిగ్రీలు నమోదయ్యేవి. ప్రస్తుతం దేశమంతటా ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయి. ఆ మూడు రాష్ట్రాలతో పాటు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, రాజస్థాన్, గుజరాత్, మధ్యప్రదేశ్, ఒడిశా సహా మొత్తం 9 రాష్ట్రాల్లో 40 డిగ్రీలు దాటే అవకాశాలు కొంతమేర ఉన్నాయి. ఈ విషయాన్ని అమెరికా శాస్త్రవేత్తల బృందం '÷-లకైమేట్ సెంట్రల్' వెల్లడించింది. ఈ బృందం 1970 నుంచి ఇప్పటివరకు భారతదేశంలో మార్చి, ఏప్రిల్ నెలల్లో ఉష్ణోగ్రతల తీరుతెన్నుల్ని విశ్లేషించింది. దీని ప్రకారం.. ఉత్తర భారతం సహా దేశంలోని పలు రాష్ట్రాల్లో వాతావరణంలో మార్పులు చోటుచేసుకుంటున్నాయి. ముఖ్యంగా ఉత్తరాదిలో శీతాకాలంలోనూ అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. 1970లతో పోలిస్తే జమ్మూకశ్మీర్‌లో

మిగతా 2లో..



ప్రజాజ్యోతి
శుక్రవారం 29-03-2024

### ఆస్తుల కాపాడుకోవడమే

# వివేక్ లక్ష్యం

మొదటిపేజీ తరువాయి..

ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ ఆందోళన వ్యక్తం చేశారు. రిజర్వేషన్ల తీసివేతకు కేంద్రం కుట్రలు చేస్తుందని ఆయన విమర్శించారు. బీజేపీ గెలిస్తే బహుజనులు సర్వహక్కులు కోల్పోయే ప్రమాదం ఉందని అన్నారు. దేశంలో ఈడీ దాడులు సరికాదని అన్నారు. పంటలకు నీరందక రైతులు నష్టపోతున్నారని ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ ఆందోళన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ జాబ్ క్యాలెండర్ అంతా భూటకమని విమర్శించారు. బీజేపీ, కాంగ్రెస్‌లను గద్దె దించాలని ప్రజలను ఈ సందర్భంగా కోరారు. తెలంగాణ ప్రయోజనాల కోసం కృషి చేస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపిద్దామని పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్‌ను అధిక మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

### తెలంగాణలో రసవత్తర

# రాజకీయం

మొదటిపేజీ తరువాయి..

పార్టీ మారుతున్నారు ' అంటూ ఆయన వద్దే అసహనం వ్యక్తం చేశారు. కేశవరావు వచ్చి కలిసిన సందర్భంలో కేసీఆర్ ఈ వ్యాఖ్యలు చేశారు. కాగా ఈ భేటీ అనంతరం కేకే కూడా తీవ్ర అసహనంతో ఇంటికి వెళ్లిపోయారు. ఇక కేకే నివాసానికి మాజీ మంత్రి ఇంద్ర కరణ్ రెడ్డి వెళ్లడం హాట్ టాపిక్‌గా మారింది. ఇటీవల పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉంటున్న ఇంద్ర కరణ్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు సిద్ధమవుతున్నారంటూ ఊహాగానాలు వస్తున్నాయి. కేసీఆర్‌తో భేటీ అనంతరం కే కేశవరావు తన అసహనాన్ని మీడియాపై ప్రదర్శించారు. ఎర్రవెల్లిలోని కేసీఆర్ ఫామ్ హౌజ్ నుంచి తన నివాసానికి చేరుకున్న సమయంలో మీడియా ప్రతినిధులు విజువల్స్ తీస్తుండగా ఫ్రస్టేషన్‌కు గురయ్యారు. ఇంటివద్ద వీడియోలు తీస్తున్న ప్రతినిధులపైకి దురుసుగా దూసుకొచ్చారు. నన్ను వీడియో తీసుకోండి అంటూ ఆయన అసహనం వ్యక్తం చేశారు. కాగా కేకే కూతురు, హైదరాబాద్ మేయర్ గద్వాల విజయలక్ష్మి కాంగ్రెస్ పార్టీలో చేరడం ఖాయమైంది. 30న ఆమె పార్టీలో చేరబోతున్నట్టు క్లారిటీ వచ్చింది. కాగా కే కేశవ రావు కూడా హస్తం పార్టీ గూటికి చేరబోతున్నారంటూ ఊహాగానాలు వెలువడుతున్నాయి. పొలిటికల్ సర్కిల్స్‌లో ఆసక్తికరమైన చర్చ కూడా జరుగుతోంది. మరి కేకే ఎలాంటి నిర్ణయం తీసుకుంటారో వేచిచూడాలి. మరోవైపు కేకే కుమారుడు విప్లవ్ రావు కాంగ్రెస్ పార్టీలో చేరబోనని ప్రకటన చేశారు. గురువారం ఎర్రవెల్లిలోని ఫామ్ హౌస్‌లో మాజీ సీఎం కేసీఆర్‌తో కేకే భేటీ అయ్యారు. తమ పట్ల, తమ పార్టీ పట్ల కేకే వ్యవహరిస్తున్న తీరుపై ఈ సందర్భంగా కేసీఆర్ తీవ్ర అసహనం వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది.

మేయర్ గద్వాల్ విజయలక్ష్మి సైతం తెలంగాణ కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల బాధ్యురాలు దీపా దాస్ మున్షితో భేటీ అయ్యారు. దీంతో మేయర్ గద్వాల్ విజయలక్ష్మితోపాటు పలువురు బీఆర్ఎస్ పార్టీ కార్పొరేటర్లు పార్టీ వీడుతున్నట్లు ఓ వైపు ప్రచారం జరుగుతుండగా... మార్చి 30న సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో కేకే కాంగ్రెస్ కండువా కప్పుకోనున్నారని మీడియాలో వైరల్ అవుతోంది. కేకే పార్టీ మార్పుపై సమాచారం అందుకున్న మాజీ సీఎం కేసీఆర్.. కేకేను ఫామ్ హౌస్‌కు పిలుపించుకొని తలంటినట్లు తెలుస్తోంది.



### మార్చి మాసాంతంలో

# సూరీడి ప్రతాపం

మొదటిపేజీ తరువాయి..

2.8, మిజోరంలో 1.9 డిగ్రీల సగటు ఉష్ణోగ్రతలు ఎక్కువగా నమోదవుతున్నాయి. దేశంలోని 51 నగరాల్లో మార్చి ఆఖరి వారంలో ఉష్ణోగ్రతలు 40 డిగ్రీలకు చేరే అవకాశాలున్నాయని అమెరికా శా-స్త్రవేత్తల బృందం పేర్కొంది. సాధారణంగా మార్చి నెలలో వడగాలులు రావడం చాలా అరుదు అని '÷-లకైమేట్ సెంట్రల్' ఉపాధ్యక్షుడు డాక్టర్ ఆండ్యూ పర్షింగ్ పేర్కొన్నారు. అయితే గ్లోబల్ వార్మింగ్ పరిస్థితుల కారణంగా ప్రస్తుతం మార్చిలోనూ వడగాలులు వస్తున్నాయని పేర్కొన్నారు. ఈసారి ఈ నెల ఆఖరి వారంలోనూ వడగాలులు వచ్చే అవకాశం ఉందన్నారు. వేసవి పరిస్థితులను ఎదుర్కొనేందుకు ప్రజలు తగిన విధంగా సిద్ధం కావాలని సూచించారు. ఉష్ణోగ్రతల్లో పెరుగుదల, వడగాలులకు వాతావరణ పరిస్థితుల్లో మార్పులే కారణం. కర్బన ఉద్గారాలతో వాతావరణం వేడెక్కుతోంది. దేశంలో సగటు ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయి. పట్టణాలు, నగరాలు పెరగడం, వేగవంతమైన పారిశ్రామికీకరణ, కాలుష్య ఉద్గారాలు అధికం కావడం ఇందుకు కారణాలు. వాతావరణాన్ని చల్లబరచడమే సమస్యకు పరిష్కారం. ఇందుకోసం పచ్చదనం పెరగాలి. పరిశ్రమలు, వాహనాల నుంచి వెలువడే కర్బన ఉద్గారాలను తగ్గించాల్సి ఉంది.



### ఫోన్ ట్యాపింగ్‌పై

# సిబిఐ విచారణ

మొదటిపేజీ తరువాయి..

సమాచారాన్ని ధ్వంసం చేశారు. రెండో, మూడో ఫోన్ ట్యాపింగ్‌లు జరిగితే జరగవచ్చని కేటీఆర్ అంటున్నారు. దీనికి మూల కారకులు కేసీఆర్, కేటీఆర్ అని ఆరోపించారు. సీఎం రేవంత్‌రెడ్డి స్పందించి దీనిపై సీబీఐ విచారణ చేయించాలన్నారు. మద్యం కుంభకోణంలో కవిత కొంత మంది పోలీసు అధికారులు ఏ రకంగా అక్రమార్జనకు పాల్పడ్డారో ఒక్కొక్కటిగా బయటపడుతున్నాయి. కేసీఆర్ ప్రభుత్వం పౌరుల వ్యక్తిగత స్వేచ్ఛకు భంగం కలిగించింది. ఇది తీవ్రమైన నేరం అని లక్ష్మణ్ ఆరోపించారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం తెలంగాణ రాజకీయాల్లో దుమారం రేపుతోంది. ఈ తరుణంలో పార్టీల తెర మీదకి తెస్తున్నారనే అనుమానం కల్గుతుందన్నారు. బీఆర్ఎస్ అవినీతి ఎక్కడ బయట పడతాది అనే అభద్రత భావంతో కేటీఆర్ ఇష్టం వచ్చినట్టు మాట్లాడుతున్నారన్నారు. ఉప ఎన్నిక ల సమయంలో ప్రతిపక్ష నేతల ఫోన్లు ట్యాప్ చేసారంటూ ఆరోపించారు. ఫోన్ ట్యాపింగ్ కి



పాత్ర ఉంది.

ఫోన్ ట్యాపింగ్, కాళేశ్వరం ప్రాజెక్టు అవకతవకల్లో ఆ కుటుంబానికి ప్రమేయం ఉందన్నారు. తెలంగాణ సంపదను దోచకున్న వారికి శిక్ష పడాలని ప్రజలు కోరుకుంటున్నారు. సీఎంగా ఉన్నప్పుడు కేసీఆర్ ఫామ్ హౌస్ నుంచి కదలలేదు. సచివాలయానికి ఒక్కసారి కూడా వెళ్లలేదు. గత ప్రభుత్వంలో ప్రతి పథకంలో స్కామ్‌లు చేశారు.. కమిషన్లు తీసుకున్నారు. ప్రశ్నించే వారిని బెదిరింపులకు గురిచేశారు. నియంతృత్వ పోకడలతో పాలన సాగించారని లక్ష్మణ్ మండిపడ్డారు. కక్ష సాధింపులో భాగంగా పలువురిపై ఫోన్ ట్యాపింగ్ చేశారు. అసెంబ్లీ, ఉప ఎన్నికల సమయంలో రాజకీయంగా లబ్ధి పొందేందుకు ప్రయత్నించారు. ఈ కుంభకోణంలో మధ్య మాటల తూటాలు పేలుతున్నాయి. ఈ తరుణంలో ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపించాలని బీజేపీ ఎంపీ డాక్టర్ లక్ష్మణ్ డిమాండ్ చేశారు.. కేటీఆర్ మాటలను బట్టి.. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారాన్ని బహిరంగంగానే ఒప్పుకున్నారని గుర్తు చేశారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ ఒక్కటేనని విమర్శించారు. ఈ రెండు పార్టీల పాలనతో తెలంగాణ ప్రజలు విసిగిపోయారని డాక్టర్ లక్ష్మణ్ విమర్శించారు. పోలీసులేమో నేతలు చెప్తే ఫోన్ ట్యాపింగ్ చేశామని అంటున్నారని.. కెటిఆర్ ఒక్కరిద్దరి ఫోన్లు ట్యాప్ అయ్యి ఉండొచ్చు అని మాట్లాడుతున్నారన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన గ్యారంటీలు అమలు చేయకుండా.. వాటి నుంచి ప్రజల దృష్టి మళ్లించేందుకు ఇటువంటివి వాటిని మూల కారణం కేసిఆర్ అని కాంగ్రెస్ చెప్తుందని.. దీని వెనకాల ఉన్న వారందరూ బయటికి రావాలంటే ఈ కేసును సీబీఐకి అప్పజెప్పాలని డిమాండ్ చేశారు. ఫోన్ ట్యాపింగ్ కేసును సీబీఐ ఎంక్వయిరీకి అప్పజెప్పి రేవంత్ లీకువీరుడు కాదు గ్రీకువీరుడు అని నిరూపించుకోవాలన్నారు.. తన ఫోన్ కూడా ట్యాపింగ్ జరిగిందో లేదో విచారణ జరిపి తేల్చాలని డిమాండ్ చేశారు. ఇదిలాఉంటే.. ఇదే కేసు విషయంలో కీలక విషయాలను బయట పెట్టాలని రఘునందనరావు కూడా డిమాండ్ చేసిన విషయం తెలిసిందే. అంతేకాకుండా కాంగ్రెస్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాసరెడ్డి కూడా తన ఫోన్ ను ట్యాపింగ్ చేశారని ఏకంగా డీజీపీకి ఫిర్యాదు చేశారు.

# ఎట్టకేలకు వడ్డీ వ్యాపారి కటకటాలోకి

- చట్ట వ్యతిరేక కార్యకలాపాలు చేస్తే చర్యలు తప్పవు
- వివిధ సెక్షన్ల పై కేసులు నమోదు - వెల్లడించిన పట్టణ సీఐ సంతోష్ కుమార్






**తాండూర్ మార్చ్ 28 ప్రజాజ్యోతి :-** ఆటో డ్రైవర్ ను చిత్రహింసలకు గురిచేసి దాడికి పాల్పడిన వడ్డీ వ్యాపారి ఎట్టకేలకు కటకటాలోకి వెళ్లారు. పట్టణ సీఐ సంతోష్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం నేరస్తుడైన మ్యాతరి రవి తండ్రి అనంతయ్య వృత్తి వ్యాపారం తాండూర్ పట్టణం గాంధీనగర్ కు చెందిన ఇట్టి వ్యక్తి వడ్డీ పేరుతో ఆటో డ్రైవర్ను చిత్రహింసలకు గురి చేయడమే కాకుండా పోలీసుల ఆదేశాలను సైతం లెక్కచేయక తప్పించుకు తిరుగుతున్నాడని చెప్పారు. ఇట్టి వ్యక్తిని గురువారం రోజు అదుపులోకి తీసుకోవడం జరిగిందన్నారు. బాధితుడు ఆటో డ్రైవర్ బాలయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఇందిరా నగర్కు చెందిన మ్యాతరి రవి అనే వడ్డీ వ్యాపారి ఆటో డ్రైవర్ పై దాడి చేసిన ఘటనలో తాండూర్ పట్టణ పోలీస్ స్టేషన్లో క్రైమ్ నెంబర్ 91/ 2024, యు/ఎస్ 342, 324, 323, 504,506 ఐపిసి సెక్షన్ల కింద కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. అదేవిదంగా ఇట్టి నేరస్తుడు పోలీసుల దర్యాప్తునకు సహకరించకుండా తప్పించుకు తిరగడని చెప్పారు. దీంతో పట్టణ పోలీసులు అదుపులకు తీసుకుని రిమండ్ కు తరలించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ ఎవరైనా చట్టవ్యత్రిక కార్యకలాపాలకు పాల్పడుతూ వీడియోలు తీసి సోషల్ మీడియాను వాడుకొని ఇష్టానుసారంగా వ్యవహరిస్తే చట్టపరమైన చర్యలు తప్పు అని హెచ్చరించారు. ఇట్ ఇస్ సమస్యలు పట్టణ ఎస్సై కాశినాథ్, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

### వివాహ మహోత్సవ కార్యక్రమంలో

# పాల్గొన్న మోత్కూర్ కాంగ్రెస్ నాయకులు



**దోమ,మార్చి 28 (ప్రజా జ్యోతి):** మండల పరిధిలోని మోత్కూర్ గ్రామంలో ఈడ్గి అంజిలయ్య కుమారుడైన అనిల్ కుమార్ గౌడ్,శ్రావణి ల వివాహ శుభకార్యం లో మోత్కూర్ కాంగ్రెస్ నాయకులు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.అనంతరం పాంబండ రామలింగేశ్వరాలయం లో మోత్కూర్ గ్రామస్తుడైన మాణిక్య క్రిష్ణయ్య కుమారుడైన రవి,మమత ల వివాహ మహొత్సవ కార్యక్రమంలో పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో ఆనంద్, గోపాల్, రాఘవేందర్ రెడ్డి, సంపల్లి చెన్నయ్య, మేడిశెట్టి మల్లేష్, బాలరాజ్, మహేష్, కుటుంబసభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# కడుపు నొప్పి భరించలేక ఓ వ్యక్తి ఆత్మహత్య

**తాండూర్ మార్చి 28 ప్రజా జ్యోతి :-** కడుపునొప్పి భరించలేక ఓ వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడిన ఘటన తాండూర్ మండలం వీరా రెడ్డి పల్లి గ్రామంలో చోటుచేసుకుంది. కరణ్ కోట్ ఎస్సై విఠల్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం తాండూర్ మండలం వీరారెడ్డిపల్లి గ్రామానికి చెందిన నాగారం వీరేశం, వయస్సు 48 సంవత్సరాలు అనే వ్యక్తి కడుపునొప్పి భరించలేక గుర్తుతెలియని పురుగుల మందు సేవించి ఆత్మహత్యకు పాల్పడినట్లు చెప్పారు. పురుగుల మందు సేవించిన వ్యక్తిని కుటుంబ సభ్యులు గమనించి తాండూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నట్లు ఎస్సై వివరించారు. మృతుని భార్య నాగారం నాగమణి తన భర్త మృతి పట్ల ఎవరిపై అనుమానాలు లేదని పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు%శ్రీశీ% పేర్కొన్నట్లు ఎస్సై వెల్లడించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు.



# కొడంగల్ అభివృద్ధి నా ధ్యేయం!

- ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కొడంగల్ ప్రజల ఉద్దేశించి మాట్లాడుతూ



**కొడంగల్ మార్చి 28 ప్రజా జ్యోతి న్యూస్ :** స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా గురువారం సొంత నియోజకవర్గం కొడంగల్ లోని మండల ప్రజా పరిషత్ పోలింగ్ స్టేషన్లో ఎక్స్ అఫీషియో ఓటు వేశారు. అనంతరం తన స్వగృహానికి చేరుకొని నియోజకవర్గ ముఖ్య నాయకులతో అధికారులతో అభివృద్ధి పై చర్చించారు. ఎమ్మెల్యేగా గెలిచి ముఖ్యమంత్రి అయిన తర్వాత మొట్టమొదటిసారిగా కోడంగల్ నియోజకవర్గం లోని తన స్వగృహానికి విచ్చేసిన అనంతరం తనకోసం తనను కలవడానికి వచ్చిన కార్యకర్తలు, మరియు ప్రజల కోసం దాదాపు రెండు గంటల సమయం వెచ్చించారు. వారితో మాట్లాడుతూ సాధకబాధకాలు తెలుసుకొని అధికారులకు సూచించారు . అనంతరం ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి వంశీ చంద్ రెడ్డి తో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కోడంగల్ అభివృద్ధి తన ధ్యేయమని కొడంగల్ అభివృద్ధికి ప్రజలందరూ పార్టీలకతీతంగా సహకరించాలని కోరారు. తాను ఈ స్థాయిలో ఉ ఒడడానికి కారణం కోడంగల్ నియోజకవర్గ ప్రజలు అని నా ప్రతి కష్టంలో కొడంగల్ ప్రజలు అండగా ఉ న్నారన్నారు. త్వరలోనే కొడంగల్ మండలం కస్తూరి పల్లి దగ్గరలో సిమెంట్ పరిశ్రమలు రాబోతున్నాయని కొడంగల్ ప్రాంతంలో అపారమైన సున్నపుగనులు ఉ న్న గత పాలకుల నిర్లక్ష్యంతో పరిశ్రమలు రాలేదన్నారు. పరిశ్రమలు ఏర్పాటు జరిగితే ఈ ప్రాంతంలో భూముల విలువలు పెరుగుతాయని మన ప్రాంతానికి ఫార్మా కంపెనీలు వస్తే ఉద్యోగ ఉపాధి అవకాశాలు పెరుగుతాయని భూసేకరణకు సహకరిస్తేనే పరిశ్రమల ఏర్పాటు సులభతరం అవుతుందని భూ సేకరణలో పట్టా భూములకు , అసైన్ భూములకు ఒకేదర చెల్లించాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చామన్నారు. రైతులు ప్రజలు నాయకులు సమన్వయంతో అభివృద్ధికి సహకరించాలని కోరారు. నేను ఎక్కడ ఉన్నా ఓ కన్ను కొడంగల్ పై ఉంటుందని మిమ్మల్ని ఎప్పుడూ కాపాడుకుంటానన్నారు నేను ఎంత పెద్ద నాయకుడిని అయినా కొడంగల్ నియోజకవర్గ కుటుంబ సభ్యుడిని అన్నారు. తమ కార్యకర్తల ఉద్దేశించి మాట్లాడుతూ మండల బూత్ నియోజకవర్గస్థాయిలో ఐదుగురు సభ్యుల చొప్పున సమన్వయ కమిటీ నియమించుకోవాలన్నారు ఏప్రిల్ 8న ఇక్కడకు వస్తానని మండలాల వారిగా సమన్వయ కమిటీలతో సమావేశం అవుతానన్నారు , లోక్సభ ఎన్నికల్లో కోడంగల్ నియోజకవర్గం నుంచి 50 వేల మెజారిటీ అందించాలని కోరారు. ఈనెల 6 న సాయంత్రం ఐదు గంటలకు తుక్కుగూడలో జరిగే సభకు పెద్ద ఎత్తున తరలి రావాలని ఇక్కడి ప్రజలను కోరారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే గుర్నాథ్ రెడ్డి, పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి , తాండూర్ ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి, తో పాటు ఎంపీపీలు, జడ్పిటిసిలు , పిఎసిఎస్ చైర్మన్లు కొడంగల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ట్రాక్ రిపేర్ కారణంగా రైల్వే గేట్ మూసివేత

**వికారాబాద్ ప్రతినిధి మార్చి 28(ప్రజా జ్యోతి):** ఎమర్జెన్సీ ట్రాక్ రిపేర్ కారణంగా 29-3-2024 ఉదయం 6 గంటల నుండి 1-4-2024 సాయంత్రం 6 గంటల వరకు వికారాబాద్ లోని గంగారం రైల్వే పడుతుందని సౌత్ సెంట్రల్ రైల్వే సీనియర్ సెక్షన్ ఇంజనీర్ కార్యాలయ అధికారులు ప్రకటన విడుదల చేశారు. వికారాబాద్ నుండి గొడుమగుడ, బూరుగుపల్లి, అంతారం వెళ్ళే దారిలో ఉన్న రైల్వే గేట్ (గంగారం రైల్వే గేట్) మూసివేయబడుతుందని వాహనదారులు, ప్రయాణికులు గమనించాలని సూచించారు.

# తెలంగాణ రాష్ట్ర ఎమ్మార్పీఎస్ ప్రధాన కార్యదర్శిగా పుర నర్సింలు ఎన్నిక




**రాయపోల్ మార్చి 28 (ప్రజా జ్యోతి)** తెలంగాణ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా రాయపోల్ మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన పుర్ర నర్సింలు మాదిగను నియమించినట్లు ఎమ్మార్పీఎస్ (మాదిగ రాజకీయ పోరాట సమితి) వ్యవస్థాపక అధ్యక్షులు బి. ఎన్ రమేష్ కుమార్ మాదిగ తెలిపారు గురువారం హైదరాబాద్ రాష్ట్ర కార్యాలయంలో పుర్ర నర్సింలుకు నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పుర్ర నర్సింలు మాట్లాడుతూ ఎన్నో రోజుల నుండి మాదిగ జాతి హక్కులు,ప్రయోజనాల కోసం ఎమ్మార్పీఎస్ లో పని చేయడం జరుగుతుందని తన పనితనాన్ని గుర్తించి ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమించిన ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు రమేష్ కుమార్ మాదిగకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. తనపై నమ్మకంతో అప్పజెప్పిన బాధ్యతలను నిస్వార్థంగా జాతి శ్రేయస్సు కోసం పనిచేస్తూ రాష్ట్ర అధ్యక్షులు ఆదేశాలకు మేరకు మాదిగ ప్రజలను చైతన్యం చేస్తానని, మాదిగల హక్కులహా ఉద్యమాన్ని మరింత ముందుకు తీసుకు పోతానని ఎస్సీ వర్గీకరణ కోసం మాదిగలందర్ని ఏకతాటి తెచ్చి ఏబిసిడి వర్గీకరణ కోసం ఎంతటి పోరాటానికైనా సిద్ధమని పేర్కొన్నారు.

## మున్సిపల్ అధికారి పై కలెక్టర్‌కు
# ఫిర్యాదు చేసిన కౌన్సిల్ ఫర్ ఆర్టీఐ స్టేట్ ప్రెసిడెంట్ షాదుల్



**సిద్దిపేట రూరల్ ప్రజాజ్యోతి :** :తప్పుడు పత్రాలతో పదోన్నతి పొందిన సిద్దిపేట మున్సిపల్ అధికారి పై చర్యలు తీసుకోవాలని కోరుతూ గురువారం కలెక్టర్ మను చౌదరికి గురువారం కు ఫిర్యాదు చేశారు కౌన్సిల్ ఫర్ ఆర్టీఐ స్టేట్ ప్రెసిడెంట్ షాదుల్ ఆయన తెలిపిన వివరాల ప్రకారం సిద్దిపేట మున్సిపాలిటీలో ప్రస్తుతం మేనేజర్ గా విధులు నిర్వహిస్తున్న శ్రీనివాస్ రెడ్డి న్యాయబద్ధకంగా రూల్స్ పాటించకుండా తప్పుడు పత్రాలను సృష్టించి పదోన్నతి పొందాడని అన్నారు. కౌన్సిల్ ఫర్ ఆర్టీఐ కింద వివరాలు కావాలని 2020 సెప్టెంబర్ 27న సమాచార హక్కు చట్టం ద్వారా అతని ఉద్యోగానికి మరియు పదోన్నతికి సంబంధించిన అన్ని అర్హత పత్రాలు వివరాలు తెలుపాలని దరఖాస్తు చేసాను అని చేసుకున్నాడు. కానీ ఏం ప్రయోజనం లేకుండా పోయింది. తదుపరి 27 అక్టోబర్ 2022 రోజున మొదటి అప్పీల్ సిద్దిపేట మున్సిపల్ కమిషనర్ కు దరఖాస్తు చేసుకున్నాడు. ఆయనను కూడా సమాచారం అందించలేదు ఎక్కడ వీళ్ళ అవినీతి బయటపడుతుందోనని కావాలనే సమాచారం ఇవ్వడం లేదని తెలిపారు.. దీనిపై 07 జూన్ 2023న ప్రిన్సిపల్ ఆఫీస్ సెక్రటరీ మున్సిపల్ పరిపాలన శాఖ కార్యాలయానికి మరియు కమిషనర్ మరియు సంచాలకులు పురపాలక పరిపాలన శాఖ కార్యాలయానికి కూడా ఫిర్యాదు చేయడం జరిగిందనీ దానికి వారు తగిన సమాచారం దరఖాస్తుదారునికి అందించాలని అలాగే తగిన విచారణ జరిపించి వెంటనే విచారణ కాపీలు అందించమని తగు చర్యలు తీసుకోమని ఆదేశాలు జారీ చేశారు. అయినను కూడా సిద్దిపేట మున్సిపల్ అధికారులు నిమ్మకు నీరు ఎత్తినట్టు తప్పు చేసిన అధికారికి వత్తాసు పలుకుతూ ఇంతవరకు ఎలాంటి చర్యలు తీసుకోకుండా తప్పుడు అధికారికి వత్తాసు పలుకుతూ అతని పదవి విరమణ కాలం ముగిసేంతవరకు కాలయాపన చేస్తున్నారని ఇప్పటికైనా ప్రభుత్వం పై అధికారులు స్పందించి మేనేజర్ పై విచారణ జరిపి అతనిపై శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని అతనికి వత్తాసు పలుకుతూ అతని కాపాడుతూ వచ్చిన పై అధికారులను సైతం వారిపై చర్యలు తీసుకోవాలని కౌన్సిల్ ఫర్ ఆర్టీఐ ప్రెసిడెంట్ షాదుల్ డిమాండ్ చేశారు. లేని పక్షంలో కలెక్టర్ కార్యాలయం ముందు దీక్ష చేసైన తప్పుడు అధికారిపై చర్యలు తీసుకునే విధంగా న్యాయపోరాటం చేస్తానని హెచ్చరించారు. ఈ సందర్భంగా సిద్దిపేట జిల్లా కలెక్టర్ కి పూర్తి ఆధారాలతో వివరించి పిర్యాదు చేశారు.

# ఉమ్మడి కొండపాక ఎంపీపీ పై నెగ్గిన అవిశ్వాసం



**ప్రజా జ్యోతి, సిద్ధిపేట, కొండపాక :** ఉమ్మడి కొండపాక మండలంలో బిఆర్ఎస్ పార్టీకి చెందిన ఎంపీపీ రాగల సుగుణ దుర్గయ్య పై అదే పార్టీకి చెందిన ఎంపీటీసీలు అవిశ్వాసం పెట్టడంతో ఎంపీపీ రాగల సుగుణ దుర్గయ్య తమ పదవిని కోల్పోయారు. ఎంపీపీ పై ఈ నెల 5 తేదీన గజ్వేల్ ఆర్డీఓ కు అవిశ్వాస తీర్మాన పత్రాన్ని అందజేసినట్లు తెలిపారు. అప్పటి నుండి క్యాంపు రాజకీయాల్లో ఉన్న 9 మంది ఎంపీటీసీలు గురువారం నేరుగా మండల పరిషత్ కార్యాలయానికి చేరుకుని అవిశ్వాసానికి మద్దతు తెలిపారు. ఇదే విషయమై ఆర్డిఓ బన్సీలాల్ మీడియాతో మాట్లాడుతూ తొమ్మిది మంది ఎంపీటీసీలు అవిశ్వాసానికి మద్దతు తెలపడంతో ఎంపీపీ పదవి కోల్పోయారని, ఈ విషయాన్ని పై అధికారులకు తెలియజేస్తామని ఆ తర్వాత ఏం చేయాలన్న దానిపైన చర్చిస్తామని తెలిపారు. ప్రస్తుతం నూతన ఎంపీపీ ఎవరన్న దానిపై చర్చ నడుస్తున్న నేపథ్యంలో కొండపాక మండల ఎంపీపీ స్థానం బిసి మహిళకు రిజర్వ్ కావడంతో ఇప్పుడు ఉన్న ఎంపీటీసీల్లో కేవలం మంచాల అనసూయ కనకరాములకు మాత్రమే ఎంపీపీ అయ్యే అవకాశం ఉందని తెలుస్తోంది. అవిశ్వాసం నెగ్గిన మరుక్షణం ఆమె బీఆర్ఎస్ ను వీడి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎంపీపీ తమకు నిధులు మంజూరు చేయించడంలో విఫలమయ్యారని, ఎంపీటీసీ ల గౌరవ మర్యాదలు కాపాడలేదని, ఏ విషయాన్ని కూడా ఎంపీటీసీలతో చర్చించకుండానే ఏకపక్షంగా నిర్ణయం తీసుకునే వారని, వందల సార్లు అభివృద్ధి కోసం ఎంపిటిసి లకు నిధులు కేటాయించేలా చూడాలని వేడుకున్నా పట్టించుకోలేదన్నారు. తాను కాంగ్రెస్ పార్టీ లో చేరుతున్నట్లు, త్వరలోనే మరి కొంత మంది ఎంపీటీసీలు చేరుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కుకునూరు పల్లి మండల అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, కొండపాక మండల అధ్యక్షులు వాసరి లింగారావు, ఎంపీటీసీ ప్రణవి శ్రీనివాస్ రెడ్డి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు కొమ్ము మల్లికార్జున్, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ మంచాల చిన్న శీను, అనంతుల నరేందర్, ఐలం యాదవ్, మండల కో ఆర్డినేటర్ పంజ చిరంజీవి, మండల్ సోషల్ మీడియా ఇంచార్జి మెరుగు ప్రభాస్, మైనార్టీ మండల అధ్యక్షుడు మహమ్మద్ ఆరిఫ్, మండలం కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్య దేశంలో ఓటు హక్కు వజ్రాయుధం

- ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలి
- రూరల్ సీఐ శ్రీను



**నంగునూరు ప్రజాజ్యోతి :** లోక్ సభ ఎన్నికల సందర్భంగా నంగునూరు మండల కేంద్రంలో సిద్దిపేట రూరల్ సీఐ శ్రీను, చిన్నకోడూర్ ఎస్ఐ బాలకృష్ణ, రూరల్ ఎస్ఐ అపూర్వ రెడ్డి, సర్కిల్ పోలీస్ సిబ్బంది కేంద్ర బలగాలు సిఐఎస్ఎఫ్, సిబ్బందితో కలిసి ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు ఈ సందర్భంగా రూరల్ సీఐ శ్రీను మాట్లాడుతూ ఇన్సిడెంట్ ఫ్రీ ఎన్నికల నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు చేయడం జరుగుతుందన్నారు. ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలిఅన్నారు ప్రజాస్వామ్య దేశంలో ఓటు హక్కు వజ్రాయుధం అని ఎన్నికలకు సంబంధించిన ఏదైనా ఫిర్యాదు ఉంటే టోల్ ఫ్రీ నెంబర్ 1950 కాల్ చేయాలని సూచించారు. భారత ఎన్నికల సంఘం నూతనంగా ప్రవేశ పెట్టిన సీ-విజిల్ (%జు౧×+×ూ%) యాప్‌లి ఎన్నికల పోటీచేసే అభ్యర్థులు కానీ, అభ్యర్థులకు సంబంధించిన వ్యక్తులు కానీ ఓటు వెయ్యమని ప్రజలను ఇబ్బందులకు గురిచేసిన, డబ్బులు ఆశ చూపి ప్రలోభ పెట్టినా, మద్యం డబ్బులు ఓటర్లకు సరఫరా చేసిన, ఎలాంటి నేరపూరిత చర్యలకు దిగిన, ఎన్నికల సంఘం నియమావళికి విరుద్ధంగా వ్యవహరించిన, అల్లర్లు, గొడవలకు పాల్పడిన వెంటనే గ్రామాల ప్రజలు య-ువకులు స్పందించి ఈ యాప్ మొబైల్ ప్లే స్టోర్ నుండి డౌన్లోడ్ చేసుకుని ఫోటోలు వీడియోలు తీసి ఫిర్యాదు చేయాలని సూచించారు.

# జీవవైవిధ్యం విధ్వాంసానికి గురికాకుండా చూడాలి




**సిద్దిపేట టౌన్ ప్రజాజ్యోతి :** రెండు రోజుల జాతీయ సదస్సును ఉద్దేశించి కే బాలకృష్ణ ప్రొఫెసర్ ఆఫ్ ఫార్మకాగ్నిసి శ్రీ కృప ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫార్మసిటికల్ సైన్సెస్ మాట్లాడుతూ మొక్కల యొక్క ఔషధ గుణాలను వివరించారు ప్రాచీన కాలంలో ఆయుర్వేదం యునాని సిద్ధ వైద్య విధానాలు అందుబాటులో ఉండేవని తెలిపారు అనంతరం డాక్టర్ సదాశివయ్య అసోసియేట్ ప్రొఫెసర్ ఆఫ్ బోటనీ గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్ జడ్చర్ల మాట్లాడుతూ జీవవైవిధ్యం ప్రాముఖ్యతను తెలియజేశారు జీవవైవిధ్యం విధ్వాంసానికి గురికాకుండా చూడాలని తెలిపారు వనజీవి రామయ్య లాగా ప్రతి ఒక్కరూ మొక్కలను పరిరక్షించాలని తెలిపారు తరువాత ప్రొఫెసర్ ఏ సబితారాణి బి ఓ ఎస్ ఉస్మానియా యూనివర్సిటీ గారు మాట్లాడుతూ జీవక్రియ ఉత్పన్నాలు వాటి ఉపయోగాలు గురించి వివరించారు. కణజాల వర్ధనం ప్రాముఖ్యతను క్లుప్తంగా తెలిపారు. పోస్టర్ ప్రజెంటేషన్ జరుపబడినది వ్యాలీడిక్టరీ సెషన్ లో ప్రముఖ శాస్త్రవేత్త శ్రీ సి సుధాకర్ రెడ్డి ఐ %×ూ=ూ% శాస్త్రవేత్త మాట్లాడుతూ జియో టాగింగ్ ప్రాముఖ్యతను వివరించారు. ఉస్మానియా విశ్వవిద్యాలయ వృక్షశాస్త్ర విభాగ అధిపతి ప్రొఫెసర్. బి. రమాదేవి మాట్లాడుతూ ఇలాంటి జాతీయ స్థాయి సదస్సుల వల్ల విద్యార్థులకు నెలకొన్న సృజనాత్మకత శక్తిని బయటకు తీయవచ్చు అని తెలిపారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సిహెచ్ ప్రసాద్ మాట్లాడుతూ బాటని డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో చక్కని రెండు రోజుల సదస్సును విజయవంతంగా పూర్తి చేసినందుకు విభాగాధిపతిని సంబంధిత అధ్యాపకులను ప్రశంసించారు. వృక్షశాస్త్ర విభాగాధిపతి డాక్టర్ కె రాణి మాట్లాడుతూ కళాశాల నుండి సహకారం అందించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ వాసం శ్రీనివాస్ డాక్టర్ అయోధ్య రెడ్డి డాక్టర్ గోపాల సుదర్శనం డాక్టర్ సిహెచ్ మధుసూదన్, డాక్టర్ కే శ్రీనివాస్, బోటనీ అధ్యాపకులు డాక్టర్ శైలజ మిరాజ్ ఫాతిమా డాక్టర్ ఎం శ్రీనివాస్ డాక్టర్ డి శ్రీనివాస్ అధ్యాపకులు పాల్గొన్నారు.

# పొద్దుతిరుగుడు ధ్యానం ప్రభుత్వం ఎందుకు కొనడంలేదు

- బిఆర్ఎస్ పార్టీ నాయకులు జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్



**చిన్నకోడూర్, మార్చి28 (ప్రజా జ్యోతి):** మండల కేంద్రంలో ప్రభుత్వం పొద్దుతిరుగుడు ధ్యానం కొనుగోలు చేయడానికి మార్క్ పేడ్ సంస్థ ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేసి ఒక్క వారం కూడ తూకం వేయకుండానే కొనుగోలు నిలిపివేయడంతో ధాన్యం తెచ్చిన రైతులు రోజుల తరబడి నడుస్తున్న అధికారులు కనికరం చూపడం లేదని బీఆర్ఎస్ నాయకులు జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్ ప్రభుత్వంపై మండిపడ్డారు. గురువారం నాడు ధాన్యం నిల్వలను సంబంధిత రైతులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పథకాల పేరుతో ప్రచారానికి పరిమితమైన రేవంత్ రెడ్డి ప్రభుత్వం రైతులు పండించిన సన్ ప్లవర్ ధాన్యం కొనుగోలు మరిచారని అన్నారు. ఇరువై రోజులుగా రైతులు ధాన్యం కుప్పలవద్ద పడిగాపులు కాస్తుంనరని కనీసం మంచ్చి నీల్లు ఇచ్చే నాదులే కరువయ్యారని అన్నారు. రెపట్టివరకు కొనుగోలు ప్రారంభించకుంటే రైతులతో కలసి రామునిపట్ల వద్ద రాజీవ్ రహదారి దిగ్బంధం చేపడతామని హెచ్చరించారు .ఈ కార్యక్రమంలో రైతులు రాజిరెడ్డి, రాములు, రంగారెడ్డి, ప్రతాపరెడ్డి, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# సీఏంఆర్‌ను త్వరిత గతిన పూర్తి చేయాలి

– శ్రీ సత్య సాయి రైస్ మిల్, శ్రీధర్ ఇండస్ట్రీస్ కుల్చారంలో ఆకస్మిక తనిఖీ

– జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్





**ప్రతినిధి మెదక్ ప్రజాజ్యోతి :** మిల్లర్లు బియ్యం డెలివేరి, యాసంగి రబి 2022-23 ధాన్యం వెనువెంటనే అప్పగిం చుట వానాకాలం దాన్యం బియ్యం అప్పగించాలని మరియు టెండర్ పూర్తి అయిన యాసంగి రబి 2022-23 ధాన్యం వెనువెంటనే అప్ప గించాలన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో పౌరసరఫరాల శాఖ పనితీరు ఆదర్శనీయంగా ఉండాలని రబి 2021-22. ఖరీఫ్ 2021-22 ధాన్యం బియ్యం అప్పగింతలు పెండింగ్ ఉన్న మిల్లర్లు ఏప్రిల్ 30 తారీకు 2024 లోగా డెలివరి పూర్తి చేయాలని, అప్పటికి పెండింగ్ ఉన్న మిల్లర్ల పై కఠిన చర్యలకు ఆదేశాలు జారీ చేస్తామని హెచ్చరించారు. బియ్యం డెలివరి లో జిల్లాను ముందు వరుసలో నిలపాలన్నారు. జిల్లా కలెక్టర్ వెంట జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి బ్రహ్మారావు, జిల్లా మేనేజర్, సివిల్ సప్లీస్ హరికృష్ణ, ప్రణిత, సాదిక్ తదితరులు పాల్గొన్నారు.

# రఘునందన్ రావును భారీ మెజార్టీతో గెలిపిద్దాం

– రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మురళి యాదవ్



**ప్రతినిధి మెదక్ ప్రజాజ్యోతి :** జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో మూడోసారి నరేంద్ర మోడీ, బీజేపీ పార్టీని గెలిపించాలని మరియు మెదక్ పార్లమెంట్ బిజెపి అభ్యర్థి రఘునందన్ రావుని భారీ మెజారిటీతో గెలిపించి పార్లమెంట్ కి పంపించాలని రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మురళి దర్ యాదవ్ కోరారు. గురువారం నర్సాపూర్ లో ప్రెస్ మీట్ నిర్వహించారు. మురళి దర్ యాదవ్ మాట్లాడుతూ 75 ఏళ్లలో జరుగని అభివృద్ధి ఈ తొమ్మిదేళ్లలో ప్రధాని మోడీ చేసి చూపించారని పేర్కొన్నారు. అభ్యర్థి రఘునందన్ రావును భారీ మెజారిటీ తో గెలిపించి ప్రధాని కి కానుకగా అందిద్దామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మురళీధర్ యాదవ్ ,ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షులు పాపగారి చిన్న రమేష్ గౌడ్ , ఓబిసి మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి పాప గారి పెద్ద రమేష్ గౌడ్ ,మెదక్ జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి కౌన్సిలర్ గోడ రాజేందర్ ,కౌన్సిలర్ బూచేష్ యాదవ్ , కౌన్సిలర్ సంఘసాని సురేష్ , కౌన్సిలర్ ఎరుకల యాదగిరి , కౌన్సిలర్ లతా రమేష్ యాదవ్ , మాజీ సర్పంచ్ రమణారావు ముదిరాజు , నర్సాపూర్ పట్టణ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ ,మెదక్ జిల్లా ఎస్సీ మోర్చా ఉపాధ్యక్షులు చంద్రయ్య గారు, బిజెపి నాయకులు దేవేందర్, భరత్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రపంచ జల దినోత్సవ వేడుకలు




**హైదరాబాద్, మార్చి 28 (ప్రజా జ్యోతి) :** ప్రపంచ జల దినోత్సవం సందర్భంగా గురువారం మొఘల్ పూర్ డివిజన్ లోని వెంకట్ రావు మెమోరియల్ ఉన్నత పాఠశాలలో నీటి దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి మొఘల్ పూర్ జలమండలి ఉద్యోగులు అక్కడి కార్యాలయం నుండి ర్యాలీగా బయలుదేరి పురవీధుల గుండా 'జలం లేనిదే జీవం లేదు-జలసంరక్షణే జీవసంరక్షణ, 'జలమే ప్రాణికి జీవాదారం, ఇంకుడు గుంతలు నిర్మిద్దాం- భూగర్భ జలాలను పెంచుదాం అనే నినాదాలు చేస్తూ కరపత్రాలు పురవీధుల్లో పంచుతూ వెంకట్ రావు పాఠశాలకు చేరుకొని, అక్కడ ఇంకుడు గుంతను పునారుద్దుంచరు. ఆ తర్వాత పాఠశాలలో విద్యార్థులకు నీటి ప్రాముఖ్యత, నీటి విలువలు, నీటిని ఒడిసి పట్టే విధానం నీటి సంరక్షణ డీజీమ్ కిషోర్, ఎండీ. హకీం అవగాహన కల్పించి విద్యార్థులకు జలప్రతిజ్ఞా చేయించారు. ఆ పాటశాల హెచ్ఎం కౌకుంట్ల రేణు మాట్లాడుతూ సహజ వనరులైన నీటిని సంరక్షించుకోవటం ప్రతి పౌరుని గురుతర భాధ్యత అన్నారు. నీటి వృధా చేయకుండ భూగర్భ జలాలను పెంచుకోవాలి అని, మీ కుటుంబ సభ్యులు, స్నేహితులు, సహొద్యోగులతో నీటి విలువను గురించి సమాచారం పెంచుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మమత ఎడ్యుకేషనల్ సొసైటీ కె. సుభాష్ చంద్ర, ఎ. ప్రశాంత్, జలమండలి మేనేజర్లు భానుప్రకాష్ రెడ్డి, శివదర్ రెడ్డి, ఎండీ. జాకిఆసిఫ్ ఖాన్, పాఠశాల ఉద్యోగులు వెంకటరమణ, వాని, స్వప్నలత, మురళి, మొఘల్ పూర్ జలమండలి ఉద్యోగులు పాల్గొన్నారు.

# తొమ్మిదేళ్లుగా పోరాటం చేస్తున్నా, ప్రమోషన్ల, అలవెన్సులు ఇవ్వండి

– ఽంద్ర ప్రభుత్వానికి రిటైర్డ్ అధికారి పుట్టంరాజు నర్సింహరావు విజప్తి



**హైదరాబాద్, మార్చి 28 (ప్రజా జ్యోతి) :** కేంద్ర ప్రభుత్వ అనుబంధ సంస్థలలో పనిచేసిన తనకు ప్రమోషన్లు, ఇక్రిమెంట్లు, అలవెన్సులు ఇవ్వాలని రిటైర్డ్ అధికారి పుట్టంరాజు నర్సింహరావు కేంద్ర ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు బషీర్‌బాగ్ దేశోద్ధారక భవన్‌లో గురువారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బెంగుళూరుకు చెందిన కేంద్ర రక్షణ శాఖ అనుబంధ సంస్థ అయిన భారత్ ఎర్త్ మూవర్స్ లిమిటెడ్(బిఈఎంఎల్) అనే కంపెనీలో 2009 నుంచి 2015 వరకు ఆరు సంవత్సరాలు చీఫ్ జనరల్ మేనేజర్ (సిజీఎం)గా విధులు నిర్వహించి రిటైర్డ్ అయ్యానని తెలిపారు. అన్ని అర్హతలు ఉన్నప్పటికీ పదోన్నతులు, ఇక్రిమెంట్లు, ఇతర అలవెన్సులు కల్పించకుండా సదురు సంస్థ సిఎండి విఆర్ఎస్ నటరాజన్ అన్యాయం చేసారని ఆరోపించారు. సిఎండి కారణంగా పదోన్నతులతో పాటు ఇతర అలవెన్సులు సుమారు రూ. 2 కోట్లు నష్టపోయానని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. సీఎండి నటరాజన్ వల్ల చాలా మంది ఉద్యోగులకు అన్యాయం జరిగింది. తనకు జరిగిన అన్యాయంపై గత 9 సంవత్సరాలుగా న్యాయ పోరాటం చేస్తున్నాన్నని తెలిపారు. ఈ విషయంపై గతంలో సుప్రీం కోర్ట్‌ను ఆశ్రయించినప్పటికి తనకు న్యాయం జరగలేదన్నారు. ఈ విషయంలో తనకు న్యాయం చేయాలని కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్ నాధ్ సింగ్‌కు, సుప్రీం కోర్ట్ ప్రధాన న్యాయమూర్తిలకు లేఖ ద్వారా విన్నవించానని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం స్పందించి తాను నష్టపోయిన రూ. 2 కోట్ల బెనిఫిట్స్ చెల్లించే విధంగా చర్యలు తీసుకోవలని నర్సింహరావు విజ్ఞప్తి చేశారు.

# చేవెళ్ల బార్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక



**చేవెళ్ల మార్చి 28(ప్రజా జ్యోతి):** చేవెళ్ల మండల కేంద్రంలో బార్ అసోసియేషన్ ఎన్నికలు సీనియర్ న్యాయవాది పాండు రంగారెడ్డి ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. ఎన్నికలు ఉదయం 10:00 నుంచి సాయంత్రం వరకు కొనసాగాయి. న్యాయవాదులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. చేవెళ్ల బార్ అసోసియేషన్ అధ్యక్షునిగా జి శ్రీనివాస్ రెడ్డి ఉపాధ్యక్షుడిగా డి గౌతంరెడ్డి ప్రధాన కార్యదర్శిగా సత్య నందం సంయుక్త కార్యదర్శిగా ఎండి తాజుద్దీన్ కోశాధికారిగా జనార్ధన్ లైబ్రరీయన్ గా గోపాల్ గేమ్స్ అండ్ కల్చరల్ సెక్రటరీగా ఎండి మక్తర్ షరీఫ్ లేడీ రిప్రజెంటీటివ్ గా రోజా రెడ్డి ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ గా శ్రీధర్ యాదగిరి గౌడ్ రవీందర్ శివరాజ్ ఈశ్వర్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన బార్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ... తమ ఎన్నికలకు సహకరించిన న్యాయవాదులకు ధన్యవాదాలు తెలియజేశారు. బార్ అసోసియేషన్ అభివృద్ధికి న్యాయవాదులను కలుపుకొని కృషి చేస్తానన్నారు. నూతనంగా ఎన్నికైన కార్యవర్గాన్ని న్యాయవాదులు పులదండలు శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు పాల్గొన్నారు.

### ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కును వినియోగించుకున్న

# కొత్తూరు ఎంపీపీ ఎన్నింటి మధుసూదన్ రెడ్డి

**కొత్తూరు మార్చి 28 (ప్రజా జ్యోతి)** మహబూబ్నగర్ ఎమ్మెల్సీ ఉప ఎన్నికలు షాద్నగర్ లోని బ్లాక్ కార్యాలయంలో కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా కొత్తూరు ఎంపీపీ పిన్నింటి మధుసూదన్ రెడ్డి ఓటు హక్కును వినియోగించుకున్నారు.



### చేగూర్‌లో రాజారాం హార్డ్వేర్ షాప్

# ప్రారంభోత్సవంలో పాల్గొన్న టిఆర్ఎస్ నేత మైసిగళ్ల రమేష్



**కొత్తూరు మార్చి 28 (ప్రజా జ్యోతి)** రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గంలోని నందిగామ మండలంలోని చేగూర్ లో నూతనంగా ఏర్పాటు చేసిన రాజారాం హార్డ్వేర్ షాప్ యజమాన్యానికి టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నేత రమేష్ శు భాకాంక్షలు తెలియజేశారు. అనంతరం షాప్ యజమాని అశోక్,లక్ష్మణ్,శాలువాతో టిఆర్ఎస్ నేతను రమేష్, అలాగే మీడియా ప్రతినిధులు మధుసూదన్ గౌడ్, ఆంజనేయులు గౌడ్ ను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల ఎంపీటీసీలు,మాజీ సర్పంచులు, తదితరులు పాల్గొన్నారు.

## షాద్నగర్‌లో కొనసాగుతున్న ఎమ్మెల్సీ ఉప ఎన్నికలు

– ఓటు హక్కును వినియోగించుకున్న కొత్తూరు జెడ్పిటిసి

ఎమ్మె శ్రీ లత సత్యనారాయణ, మున్సిపల్ చైర్ పర్సన్ బాతుక లావణ్య దేవేందర్ యాదవ్



**కొత్తూరు మార్చి 28 (ప్రజా జ్యోతి)** మహబూబ్నగర్ ఎమ్మెల్సీ ఉప ఎన్నికలు షాద్నగర్ లోని బ్లాక్ కార్యాలయంలో కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా కొత్తూరు జెడ్పిటిసి ఎమ్మె శ్రీలత సత్యనారాయణ, మున్సిపల్ చైర్పర్సన్ బాతుక లావణ్య దేవేందర్ యాదవ్, పీర్లగూడెం మాధవి గోపాల్ గౌడ్, జండాగూడెం అనిత శ్రీనివాస్ గౌడ్, బ్యాగరి ప్రసన్నలతా యాదయ్య తదితరులు ఉన్నారు.

## క్యామ మల్లేష్‌ను సన్మానించిన టిఆర్ఎస్ నాయకులు

– బిఆర్ఎస్ అభ్యర్థి గెలుపే లక్ష్యంగా పనిచేయాలి



**యాచారం, మార్చి 28 (ప్రజాజ్యోతి):** బిఆర్ఎస్ పార్టీ భువనగిరి పార్లమెంటు అభ్యర్థి క్యామ మల్లేష్ ను గురువారం మండల పరిధిలోని మల్కీజుగూడ చెందిన టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బోడ అబ్బయ్య ఆధ్వర్యంలో ఆ నాయకులు తన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. మల్లేష్ మాట్లాడుతూ గత టిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి అభివృద్ధికి చేపట్టిన సంక్షేమ అభివృద్ధి పనులను ప్రజల్లోకి తీసుకెళ్తూ టిఆర్ఎస్ అభ్యర్థి గెలుపు కోసం విస్తృతంగా ప్రచారం చేయాలని నాయకులకు కార్యకర్తలకు సూచించారు. ఎన్నికల సమయంలో ఆరు గ్యారంటీల పేరుతో ప్రజలను మభ్యపెడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ పాలనను గురించి ప్రజలకు వివరించాలన్నారు. గ్రామాల్లోని నాయకులు, కార్యకర్తలు సమిష్టిగా కష్టపడుతూనే బిఆర్ఎస్ అభ్యర్థి గెలుపుకు అహర్నిశలు కృషి చేయాలని పార్టీ శ్రేణులకు సూచించారు. ఎంపిటీసీ దేరంగుల శారద శంకర్, రాష్ట్ర వార్డ్ మెంబర్స్ పోరం మాజీ ప్రచార కార్యదర్శి కొలం అంతరెడ్డి, మాజీ సర్పంచ్ గుండెల్లి మల్లేష్ తదితరులు క్యామ మల్లేష్ ను కలిసిన వారిలో ఉన్నారు.

## మురుగు నీటి శుద్ధి వల్ల అనేక ప్రయోజనాలు

– ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు




**కూకట్‌పల్లి, మార్చి 28 (ప్రజా జ్యోతి) :** కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు బాలాజీ నగర్ డివిజన్ రెయిన్బో విస్తా వద్ద నిర్మిస్తున్న ఎస్టీపీ ప్లాంట్ పనులను గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా అక్కడ అధికారులతో మాట్లాడుతూ త్వరిత గతిన పనులు పూర్తి చేయాలని, అలాగే ఏమైనా స్థలం విషయంలో కానీ ఇతర ఇబ్బందులు ఉన్నా కూడా తమ దృష్టికి తీసుకురావాలని దీనికి సంబంధించి మాట్లాడి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూఎస్టిపి ప్లాంట్ల వల్ల నియోజక వర్గంలోని మురుగునీరు శుద్ధి చేసి మంచినీరు వదిలే విధంగా ఉపయోగపడతా యని, దీని వల్ల ప్రజల ఆరోగ్యానికి మేలు కలగడమే కాకుండా పర్యావరణానికి కూడా ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ జూపల్లి సత్యనారా యణ, మాజీ కార్పొరేటర్ పగుడాల బాబూరావు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## దేశ సుస్థిరత, సమగ్రాభివృద్ధి నరేంద్రమోడీతోనే సాధ్యం

– కార్పొరేటర్ గున్నాల సునీత శేఖర్ యాదవ్



**మౌలాలి, మార్చి 28, (ప్రజాజ్యోతి):** ప్రతి ఒక్క రూ కమలం గుర్తుకు ఓటు వేసి మల్కాజిగిరి పార్ల మెంట్ నియోజక వర్గం ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి ఈటల రాజేందర్ ను భారీ మెజారిటీతో గెలిపించా లని మౌలాలి డివిజన్ కార్పొరేటర్ గున్నాల సునీత శేఖర్ యాదవ్ కోరారు. గురువారం ఆమె డివిజన్ పరిధిలోని హను మాన్ నగర్ లో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించా రు. ఈ సందర్భంగా ఇంటి ఇంటికి వెళ్ళి కరపత్రాల ను పంపిణీ చేసి కమలం గుర్తుకు ఓటు వేయాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..దేశ సుస్థి రత, సమగ్రాభివృద్ధికి ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ పాలన మనందరికీ అవశ్యమన్నారు. మన దేశం బాగుండాలంటే కేంద్రంలో మోడీ నాయక త్వంలో బీజేపీ ప్రభుత్వం మళ్ళీ రావాలన్నారు. మల్కాజ్గిరి సమగ్రాభివృద్ధి కావాలి అంటే 'ఈటల రాజేందర్ గెలవాలి' అన్నారు. ఈ కార్యక్రమం లో బీజేపీ సీనియర్ నాయకులు మేకల మోహన్ యాదవ్, సింగం. లింగారావు, వెంకటేష్ నేత శ్రీనివాస్ యాదవ్, శివ గౌడ్, రమణ, నటరాజ్, కిరణ్, మహేష్ తదితరు లు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలోకి వివిధ పార్టీల నుండి మహిళలు నాయకులు భారీగా చేరికలు

– కూకట్‌పల్లి ఇంచార్జి బండి రమేష్



**కూకట్‌పల్లి, మార్చి 28 (ప్రజా జ్యోతి) :** కూకట్ పల్లి నియోజకవర్గం పరిధిలోని కాంగ్రెస్ పార్టీలోకి వలసల పరంపర కొనసాగుతుంది. కూకట్ పల్లి నియోజకవర్గం అల్లాపూర్ డివిజన్ నుంచి బీఆర్ఎస్ మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఎండి షఫీద్దీన్ ఆధ్వర్యంలో హైదర్ అలీ, ఎండీ ఇలియాజ్, సయ్యద్ సలావుద్దీన్, ఎండీ ఖలీం, మూసా పేట డివిజన్ లో తూము శ్రీహరి పటేల్ ఆధ్వర్యంలో కొండల్ రావు, లక్ష్మిపతి, చిన్నారావు, పంచముఖ్ విజయ్, కె సతీష్, రోహిత్, సాయి, శంకర్, ఫతేనగర్ డివిజన్ అధ్యక్షుడు కుక్కల రమేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో జయ, శారద, వారి అనుచరులు 20 మంది మహిళలు భారీ ఎత్తున వివిధ పార్టీలకు చెందిన కార్యకర్తలు కాంగ్రెస్ లో చేరారు. గురువారం బాలానగర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కూకట్ పల్లి నియోజకవర్గ ఇన్చార్జి బండి రమేష్ వాకి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న పార్లమెంటు ఎన్నికల్లో కార్యకర్తలు అందరూ పార్టీ విజయం కోసం సైనికుల్లా పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బి. బ్లాక్ అధ్యక్షుడు తూము వేణు, ఎ. బ్లాక్ అధ్యక్షులు పి. నాగిరెడ్డి, శేరి సతీష్ రెడ్డి, నయీమ్, వారాల స్వామి, కుమార స్వామి, మద్దూరి రాము, నాగమణి, జ్యోతి, మారుతి, తదితరులు పాల్గొన్నారు. కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు బాలాజీ నగర్ డివిజన్ రెయి-న్బో విస్తా వద్ద నిర్మిస్తున్న ఎస్టీపీ ప్లాంట్ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా అక్కడ అధికారులతో మాట్లాడుతూ త్వరిత గతిన పనులు పూర్తి చేయాలని, అలాగే ఏమైనా స్థలం విషయంలో కానీ ఇతర ఇబ్బందులు ఉన్నా కూడా తమ దృష్టికి తీసుకురావాలని దీనికి సంబంధించి మాట్లాడి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఎస్టిపి ప్లాంట్ల వల్ల నియోజకవర్గంలోని మురుగునీరు శుద్ధి చేసి మంచినీరు వదిలే విధంగా ఉపయోగపడతా యని, దీని వల్ల ప్రజల ఆరోగ్యానికి మేలు కలగడమే కాకుండా పర్యావరణానికి కూడా ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ జూపల్లి సత్యనారా యణ, మాజీ కార్పొరేటర్ పగుడాల బాబూరావు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో విలేకరి రాజుగౌడ్‌కు తీవ్ర గాయాలు

– వైద్య చికిత్స నిమిత్తం బాధితుడికి ఆర్థిక సహాయం అందచేత



**మౌలాలి, మార్చి 28, (ప్రజాజ్యోతి):** మౌలాలి ఆర్టీసీ కాలనీ సీపీఎం బస్తీ కి చెందిన 'ప్రజావెలుగు' తెలుగు దినపత్రిక మల్కాజిగిరి విలేకరి నూనె ముంతల రాజుగౌడ్ బుధవారం ఖైరతాబాద్ లో జరిగిన రోడ్డు ప్రమా దంలో తీవ్రంగా గాయ పడ్డారు. ఈ ఘటనలో ఆయన కుడి చేయి మణికట్టు ప్రాంతాన 2 ఫ్రాక్చర్స్ జరిగాయి. వెంటనే ఆయన నగరంలో ని ఓ ఆసుపత్రిలో చేరి, వైద్య చికిత్స పొందారు. రెండు నెలలు విశ్రాంతి తీసుకోమని అక్కడి వైద్యులు ఆయనకు సూచించారు. రోడ్డు ప్రమా దం జరిగిన విషయం తెలుసుకున్న స్థానిక విలే కరులు, బాధితుడు రాజు గౌడ్ ను పరామర్శించా రు. ఎలాంటి సహాయం కావాలన్నా తామంతా అండగా ఉంటామని ఆయనకు ధైర్యం చెప్పా రు. మానవత్వంతో స్పందించిన బీఆర్ఎస్ పార్టీ ఎన్నారై శాఖ (లండన్) నాయకుడు సీకా చంద్రశేఖర్ గౌడ్, వైద్య ఖర్చుల నిమిత్తం బాధితుడికి రూ 15,000 ఆర్థికం సహాయం అంద చేశారు. అలాగే, మల్కా జిగిరి సర్కిల్ పరిధిలోని వివిధ తెలుగు దినపత్రిక లు, మీడియాకు చెందిన విలేకరులు, బాధితుడిని పరామర్శించారు. తమ వంతు ఆర్థిక సహాయాన్ని అందచేశారు. ఈ సంద ర్భంగా బాధితుడు నూనె ముంతల రాజుగౌడ్ మాట్లాడుతూ.. రోడ్డు ప్రమాదం జరిగిన విష యం తెలుసుకున్న వెంట నే, తనను పరామర్శించ డంతో పాటు వైద్య చికి త్స నిమిత్తం ఆర్థిక సహా యం అంద చేసిన బీఆర్ ఎస్ పార్టీ ఎన్నారై శాఖ (లండన్ ) నాయకుడు సీకా చంద్రశేఖర్ గౌడ్ కు , మల్కాజిగిరి విలేకరుల కు కృతజ్ఞతలు తెలిపారు.

## ఘనంగా బీఆర్ఎస్ నేత గౌలీకర్ దినేష్ కుమార్ జన్మదిన వేడుక



**మౌలాలి,మార్చి 28, (ప్రజాజ్యోతి):** బిఆర్ఎస్ పార్టీ మౌలాలి డివిజన్ జాయింట్ సెక్రటరీ గౌలీకర్ దినేష్ కుమార్ గురు వారం తన జన్మదిన వేడుకను బంధు,మిత్రులు, శ్రేయోభిలాషులు, బిఆర్ ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తల ఆనందోత్సాహల నడుమ ఘనంగా జరువుకున్నారు. మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజ శేఖర్ రెడ్డి, మల్కాజిగిరి పార్ల మెంట్ నియోజక వర్గం బిఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి, ఎంబీసీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ నందికంటి శ్రీధర్ ల సమ క్షంలో ఆయన కేక్ కట్ చేసి తినిపించారు. పలు వురు నాయకులు ఆయ నను కలిసి పూలబొకే, శాలువతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్ర మంలో జవహర్ నగర్ కార్పొరేటర్ ఏకె మురు గేష్, మాజీ కార్పొరేటర్ ఎన్. జగదీష్ గౌడ్, బిఆర్ ఎస్ సీనియర్ నేతలు బద్దం పరుశురాంరెడ్డి, మేకల రాముయాదవ్, మోనార్ భాగ్యానంద్ రావు, సూర్యప్రకాష్, గౌలీకర్ శైలేందర్, ఇబ్ర హీమ్, సత్యనారాయణ, కాశీనాథ్ యాదవ్, ఆరె కటిక కుల సంఘం సోద రులు పలువురు పాల్గొ న్నారు.

# రోడ్డు ప్రమాదంలో విలేకరి రాజుగౌడ్‌కు తీవ్ర గాయాలు

## – వైద్య చికిత్స నిమిత్తం బాధితుడికి ఆర్థిక సహాయం అందచేత



**మౌలాలి, మార్చి 28, (ప్రజాజ్యోతి):** మౌలాలి ఆర్టీసీ కాలనీ సీపీఎం బస్తీ కి చెందిన 'ప్రజావెలుగు' తెలుగు దినపత్రిక మల్కాజిగిరి విలేకరి నూనె ముంతల రాజుగౌడ్ బుధవారం ఖైరతాబాద్ లో జరిగిన రోడ్డు ప్రమా దంలో తీవ్రంగా గాయ పడ్డారు. ఈ ఘటనలో ఆయన కుడి చేయి మణికట్టు ప్రాంతాన 2 ఫ్రాక్చర్స్ జరిగాయి. వెంటనే ఆయన నగరంలో ని ఓ ఆసుపత్రిలో చేరి, వైద్య చికిత్స పొందారు. రెండు నెలలు విశ్రాంతి తీసుకోమని అక్కడి వైద్యులు ఆయనకు సూచించారు.రోడ్డు ప్రమా దం జరిగిన విషయం తెలుసుకున్న స్థానిక విలే కరులు, బాధితుడు రాజు గౌడ్ ను పరామర్శించా రు. ఎలాంటి సహాయం కావాలన్నా తామంతా అండగా ఉంటామని ఆయనకు ధైర్యం చెప్పా రు. మానవత్వంతో స్పందించిన బీఆర్ఎస్ పార్టీ ఎన్నారై శాఖ (లండన్) నాయకుడు సీకా చంద్రశేఖర్ గౌడ్, వైద్య ఖర్చుల నిమిత్తం బాధితుడికి రూ 15,000 ఆర్థికం సహాయం అంద చేశారు. అలాగే, మల్కా జిగిరి సర్కిల్ పరిధిలోని వివిధ తెలుగు దినపత్రిక లు, మీడియాకు చెందిన విలేకరులు, బాధితుడిని పరామర్శించారు. తమ వంతు ఆర్థిక సహాయాన్ని అందచేశారు. ఈ సంద ర్భంగా బాధితుడు నూనె ముంతల రాజుగౌడ్ మాట్లాడుతూ.. రోడ్డు ప్రమాదం జరిగిన విష యం తెలుసుకున్న వెంట నే, తనను పరామర్శించ డంతో పాటు వైద్య చికి త్స నిమిత్తం ఆర్థిక సహా యం అంద చేసిన బీఆర్ ఎస్ పార్టీ ఎన్నారై శాఖ (లండన్ ) నాయకుడు సీకా చంద్రశేఖర్ గౌడ్ కు , మల్కాజిగిరి విలేకరుల కు కృతజ్ఞతలు తెలిపారు.

### బిజెపి కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న

# బిజెపి మెదక్ ఎంపీ అభ్యర్థి రఘునందన్ రావు



**నంగునూరు ప్రజాజ్యోతి :** నంగునూరు మండల కేంద్రంలో గురువారం బిజెపి ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు బిజెపి మెదక్ ఎంపీ అభ్యర్థి మాధవనేని రఘునందన్ రావు. నంగునూరు మండలంలోని పలు గ్రామాల్లో భూగర్భ జలాలు అడుగంటి పోయాయి అన్నారు. దీంతో సాగునీరు లేక పంట పొలాలు ఎండిపోతున్నాయని రంగనాయక సాగర్ నుంచి సాగునీరు సకాలంలో వదలక పోవడంతో తమ పంట పొలాలు ఎండిపోతున్నాయని అన్నారు. రైతులు ధర్నాలు చేసిన అధికారులు పట్టించుకోవడం లేదన్నారు ఇరిగేషన్ డీఈ చంద్రశేఖర్‌కు ఫోన్ చేసిన పట్టించుకోవడం లేదన్నారు. జిల్లా మంత్రి పొన్నం ప్రభాకర్ రైతుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని వారం రోజుల పాటు నీళ్లను విడుదల చేసి రైతన్న ను ఆదుకోవాలి అని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు మోహన్ రెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి బిబిషన్ రెడ్డి ఉపాధ్యక్షులు తిరుపతిరావు రాష్ట్ర ఓబిసిఎల్ ఉపాధ్యక్షులు బైరి శంకర్ జిల్లా అధికార ప్రతినిధి వాసర యాదవులు మహిళా మోర్చా అధ్యక్షురాలు జ్యోతి వెంకటరామిరెడ్డి మండల అధ్యక్షులు సురేందర్ రెడ్డి తిరుపతిరెడ్డి రజనీకర్ రెడ్డి కర్ణాకటరు సతీష్ గౌడ్, దీపక్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

# సిరిసిల్ల బార్ అసోసియేషన్ ఎన్నిక

## – అధ్యక్షుడిగా సీనియర్ న్యాయవాది దోర్నాల సంజీవరెడ్డి



**సిరిసిల్ల, మార్చి 28, (ప్రజాజ్యోతి):** సిరిసిల్ల బార్ అసోసియేషన్ ఎన్నికలు గురువారం జరిగాయి. ఓటింగ్లో 168 మంది అడ్వకేట్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ ఎన్నికల్లో అధ్యక్షుడిగా దోర్నాల సంజీవరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా తంగళ్ళపల్లి వెంకటి, జాయింట్ సెక్రెటరీగా నాగరాజుగౌడ్, క్యాషియర్ గా బి విష్ణు, స్పోర్ట్స్ అండ్ కల్చర్ సెక్రటరీగా గుడ్ల కిషన్, లైబ్రరీ సెక్రెటరీగా శశాంకం, ఎన్నికయ్యారు. ఇదిలా ఉండగా మహిళా న్యాయవాద ప్రతినిధిగా ఎంపుష్పలత గౌడ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గెలిచిన అభ్యర్థులు జిల్లా జడ్జి ప్రేమలతను మర్యాదపూర్వకంగా కలిసారు. అధ్యక్షుడిగా ఎన్నికైన సంజీవరెడ్డి మాట్లాడుతూ అడ్వకేట్ల సంక్షేమం కోసం అభ్యున్నతి కోసం పాటుపడతానని, తనని గెలిపించిన సిరిసిల్ల బార్ అసోసియేషన్ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం బాణాసంచా కాల్చుతూ, స్వీట్లు పంచుతూ అడ్వకేట్లు తమ ఆనందాన్ని పంచుకున్నారు.

# కన్నుల పండుగగా శ్రీ సిద్ధ లింగేశ్వర స్వామి రథోత్సవం







**మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి,మార్చి 28 (ప్రజా జ్యోతి):** శ్రీ పశ్చిమాద్రి సంస్థాన విరక్తి మఠంలో శ్రీ సిద్ధ లింగేశ్వర స్వామి వారి జాతర ఉత్సవాలలో భాగంగా గురువారం స్వామివారి రథోత్సవ కార్యక్రమం కన్నుల పండుగగా జరిగింది. నారాయణపేట జిల్లా మాగనూర్ మండలంలోని నేరడగం గ్రామంలోని శ్రీ పశ్చిమాద్రి సంస్థాన విరక్తి మఠంలో మహా తపస్వి శ్రీ సిద్ధి లింగేశ్వర స్వామి జాతర ఉత్సవాల సందర్భంగా గురువారం తెల్లవారుజాము నుండి శ్రీ సిద్ధి లింగేశ్వర స్వామివారిని దర్శనం చేసుకునేందుకు ఆంధ్ర,తెలంగాణ,కర్ణాటక రాష్ట్రాల నుండి విచ్చేసిన వేలాది మంది భక్తులతో ఆలయం కిటకిటలాడింది. జాతర ఉత్సవాల సందర్భంగా శ్రీ సిద్ధిలింగేశ్వరస్వామి వారికి తెల్లవారుజాము నుండి ప్రత్యేక అభిషేకాలతో పాటు ప్రత్యేక అలంకరణ చేసి పూజలు నిర్వహించారు. ఉత్సవాలలో ప్రధాన ఘట్టమైన రథోత్సవ కార్యక్రమం సందర్భంగా శ్రీ సిద్ధిలింగేశ్వరస్వామి వారు ప్రత్యేక అలంకరణలో భక్తులకు దర్శనం ఇచ్చారు. సాయంత్రం శ్రీ సిద్ధి లింగేశ్వరస్వామి స్వామివారి ఉత్సవ విగ్రహాన్ని పల్లకిలో ఉంచి ప్రత్యేక పూజలు నిర్వహించి రథోత్సవం చుట్టూ ప్రదర్శనలు చేసి స్వామివారి ఉత్సవ విగ్రహాన్ని రథంపై ఉంచి వివిధ ప్రాంతాల నుంచి వచ్చినమఠాధిపతులతో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. అనంతరం శ్రీ సిద్ధిలింగేశ్వరస్వామి వారి రథోత్సవ కార్యక్రమానికి విచ్చేసిన వేలాదిమంది భక్తులు స్వామి నామాలు స్మరిస్తూ రథంను లాగేందుకు పోటీ పడుతూ రథోత్సవాన్ని లాగారు. భక్తుల శ్రీ సిద్ధిలింగేశ్వర స్వామి నామస్మరణలతో శ్రీ పశ్చిమాద్రి సంస్థాన విరక్త మఠం మారుమోగింది.శ్రీ సిద్ధి లింగేశ్వరస్వామి జాతర ఉత్సవాల సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ప్రముఖులు శ్రీ సిద్ధి లింగేశ్వరస్వామి జాతర ఉత్సవాల సందర్భంగా గురువారం జరిగినటువంటి స్వామివారి రథోత్సవ కార్యక్రమంలో మఖ్తల్ శాసనసభ్యులు వాకిటి శ్రీహరి,నారాయణపేట ఎమ్మెల్యే చిట్టెం పర్ణిక రెడ్డి,జిల్లా జడ్పీ చైర్పర్సన్ వనజ ఆంజనేయులు గౌడ్,బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు, పాలమూరు బిజెపి ఎంపీ అభ్యర్థి డీకే.అరుణ,మఖ్తల్ మాజీ శాసనసభ్యులు చిట్టెం రాంమోహన్ రెడ్డి,బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బి.కొండయ్య పాల్గొని శ్రీ సిద్ధి లింగేశ్వర స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి దర్శనం చేసుకున్నారు. శ్రీ సిద్ధి లింగేశ్వర స్వామివారి రథోత్సవం సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా సీఐ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుంచి విచ్చేసిన మఠాధిపతులు, రాజకీయ ప్రముఖులు, వేలాది మంది భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బిజెపికి రాజీనామా చేసి కాంగ్రెస్‌లో చేరిన నాయకులు



**జమ్మికుంట, మార్చి28( ప్రజా జ్యోతి):** జమ్మికుంట మండలానికి చెందిన పలువురు బిజెపి నాయకులు బీజేపీ పార్టీ కి రాజీనామా చేసి హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీ లో చేరారు.. సింగపూర్ లోని వొడితల ప్రణవ్ తన నివాసంలో వారికి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు..ఈ సందర్భంగా జమ్మికుంట మండల బిజెపి నాయకులు దొగ్గల భాస్కర్, పుల్లూరు సంపత్, కనకం కుమార్, రెంటాల కిరణ్, కొల్లూరు మురళి, నిశాంత్, రాజు,బోయిని వాసు, రాజేందర్ బాబు తదితరులు కాంగ్రెస్ పార్టీలో చేరారు..